# బాల్డ్ హెడ్ బాబాయ్

వామనరావు అనలేపొట్టి....దానికి తోడు బాల్డ్ హెడ్డొకటి ఈ రెండుమైనస్‌పాయింట్స్ అతగాడిని దుంపతెంచేస్తున్నాయ్

పాపం వామనరావుకి చిన్నతనంలోనే జేబులో దువ్వేన పెట్టుకొని ప్రతి పదినిముషాల వారు క్రాఫ్ దువ్వుకుంటూ అద్దంలో ముఖం చూచుకునేయోగం లేకుండా పోయింది.

తలకునూనె ఖర్చు...... నెలకోసారి బార్బర్‌షాపువెళ్లి క్రాఫ్ చేయించుకునే ఖర్చు తప్పింది తనకూ రింగురింగుల

జుట్టువుండాలని ఎన్నో కలలుకన్నాడు. కలలుతీరకుండానే హెడ్డ్ బాల్డ్ అయి వామనరావు ని పుట్టెడు విషాదంలో ముంచింది.

క్రాఫ్ మగాడిముఖానికి అందం తర్వాతమూతిమీద మీసం ఈ రెంటికే నోచుకోలేదు పాపం ఏంచేస్తాం ఖర్మ అనుకుని ఒక్కఏడు ఏడ్చాడు.

హెడ్ బాల్ చేసుకునేటందుకు షాంపూతో పనేలేదు చెంబుడునీళ్లు నెత్తిన దిమ్మరించుకుంటే సరి పోతుంది. వారం వారం తలంటుకోవలసిన అవరంకూడా లేకుండా పోయింది.

బొడి నెత్తిలో ఎంత అసహ్యంగ కన్పిస్తున్నాడో అద్దంలో చూసుకుంటే........ అందుకే అద్దంలో తనముఖం చూచుకోవటంమానేశాడు వామనరావు.

ఇంట్లో వాళ్లందరికీ వామనరావు బోడినెత్తి గురించే దిగుల ఇంత పిన్న వయసులో ఇదేం వైకల్యం చెప్పా అనేసి తెగ బాధపడిపోతుంది తల్లి.

ఇట్టాంటి గుండా వెధవకి రేపనేరోజు పిల్ల నివ్వటానికి ఏవెధముందు కొస్తాడు.........అంటూ భర్త ముందు దీర్ఘాలు తీస్తుంది.

అప్పటి సంగతి చూద్దాంలేవే.... ఇప్పటినుంచే ఆలోచన దీనికేగా వాడిని చదువుకుని ప్రయోజకున్ని కానీముందు భార్యకునచ్చ చెప్ప చూశాడు వామనరావు తండ్రి పతంజలి

పతంజలి పరమకంకుష్టుడు కూతురికి పేపరుడబ్బా..... జడకురిబ్బనముక్క

తేవాలంటే ఏడుస్తాడు. మనిషి పరమలోచి.

టివీల్లో అనేకానేక వ్యాపార ప్రకటనలు చూస్తున్నాం కదంటే బట్టనెత్తికి అలాంటి వైద్యం చేయిస్తే పిల్లాడు సంతోషిస్తాడు....... సుఖపడతాడు... ఏమంటారు?

'నిన్ను నోరు ముయ్యమంటాను'.

'మీలాంటి తండ్రి ఈ భూప్రపంచలో ఎక్కడా వుండడు పోనీ... ఏ డాక్టర్ వద్దకో తీసుకెళ్లి వామనుడికి వైద్యం చేయిద్దుదూ........ మీకు పుణ్యముంటుంది.

దీర్ఘాలు తీసింది దయయుంది.

డాక్టర్ ఇచ్చేవైద్యం మాట అంటూ అడ్డమైన టెస్టులు చేయించాలంటాడు అక్కడితో వేలకు వేలు చేతి చమురు వదిలిపోతుంది నావల్లకాదు........నన్నొదిలివెయ్యవే.... మీకోదండం పెడతాను.

పోని ఏ హెూమియో డాక్టరుకైనా చూపిద్దురా తక్కువ ఖర్చుతో మందు పుచ్చుకోవచ్చుకదా.

నీతోవేగలేనుగానీ.......... నన్నొదిలెయి........నాకు ఉద్యోంగలోప్రమోషను....వాడిబట్టినెత్తికి జుట్టు ఈజన్మకు రాదు. అంత నామోషిగా వుంటే ఓ పదిరూపాయలిస్తాను వాడిని టోపీ ఒకటి కొని నెత్తికి తగిలించుకుని ఏడమను. అంతకు

మించి నేనేం చేయలేను. నావల్ల కాదు....... కుండ బద్దలు కొట్టాడు. ససేమిరా అన్నాడు పతంజలిజ.

ఏజన్మలో ఏపాపం చేశాడో.......ఈజన్మలో వాడికి చిన్నవయసులోనే జుట్టంతా రాలిపోయి బట్టినెత్తి అయింది. పుట్టినప్పుడు వెధవకు జుత్తు ఎంత ఏత్తుగ నల్లగ వుండేదో......హాస్పిటిల్లో ప్రసురించి వార్డ్‌లో బెడ్‌మీద పడుకుని వుండగా అంతా వచ్చి చూచిపోయేవాళ్లే ఎవరి దిష్టి కళ్లు మన బిడ్డ మీద పడ్డాయో........ఏడాది తిరకుండానే నెత్తిన వైటైన జుట్టంతా రాలిపోయింది. కన్నతల్లికి తనకే ఇంత బాధగ వుంటే......పాపం వాడి కెంత దిగులుందో మనసులో తనలో తాను గొణుక్కుని నిట్టూర్చింది దమ యంతి.

'మేడమ్ నీ బట్ట నెత్తి గురించి నాతో మరోసారి ప్రస్తావించా వంటే...... పీకపిసికి

చంపేస్తాను! టోపి పెట్టుకుని అఘోరించ మంటే నామాటవిన్నావు కాదు. నెత్తిన బొచ్చులేనందుకు భాదపడటంమాని.... నీబుర్రలో తెలివితేటలకు పదును పెట్టు ప్రయోజ కుడివైతావ్..... అర్థమైందా వామనరావు మీదికి ఒంటికాలి మీదనే చాడు పతంజలి

తండ్రి కస్సుబుస్సు మనటంతో కుక్కిన పేనే అయ్యాడు వామనరావు

సూల్లో అందరు తన బట్ట తల చూచి..... వయసు మీదపడ్డ వాడిని పిల్చినట్టు 'బాల్డ్ హెడ్ బాబాయ్' అంటూ ఎగతాళి చేస్తు పిల్లివాళ్ల అలాపిలుస్తుంటే వామనరావు కళ్లు చెమ్మగిల్లేవి తనదగ్గర కెవరూవచ్చేవారుకాదు.స్నేహం చేయటానికి ఇష్టపడకుండా దూరంగా వెళ్లి పోయేవారు! కనీసం అంతా కూర్చునే బెంచీమీద సరసన కూర్చోనిచ్చేవాళ్లు కాదు.

టీచర్లు కూడా అంతే..... వామనరావుని ఎగతాళి చేస్తూ ఆటపట్టించటం చూస్తూ మనసు బాధకు గురిఅయ్యాం రానురాను చిన్న పెద్ద అంతా తనను 'బాల్డ్ హెడ్ బాబాయ్' అంటూపిలవసాగేరు. కాలంగడిచేకొద్ది తన అనలుపేరు మరుగునపడిపోయింద్ని.

మన వాడు బాల మేదావిరా! అందుకే నెత్తిన వుండే జుట్టంతా వూడిపోయి బట్ట నెత్తి అయింది.... అని ఒకడు అంటే ఒకేవీడి తల తోమిన ఇత్తడి చెంబులాలేదురా? అనిమరోకడు తాటాకులు కట్టేవాడు.

మంచి మార్కులతో టెన్త్ పాసై ఇంటర్లో చేరాడు వామనరావుని చూచి స్టూడెంట్సాంతా ఒరేయ్ మరుగుజ్జ వాడా... నీకెన్నేళ్లు ముదురుకేసులా అవుపిస్తున్నావు... నువ్వు నీ బాల్డ్‌హెడ్డు చూస్తుంటే...... నువ్వు పిల్లలతండ్రి వేమో అన్పిస్తోంది. ఈ వయసులో నీకు చదువెందుకురా బాల్డ్‌హెడ్ అంకులు చుట్టాచేరి సీనియర్స్ స్టూడెంట్స్ ర్యాగింగ్ మొదలెట్టారు.

టీచింగ్ భరించలేని వామనరావు పరుగెత్తు కెళ్లి దూరంగవున్న వేప చెట్టు కింద కూర్చుని భోరుమన్నాడు.

డిగ్రీలో చేరేక కూడా ఇదేతీరు? అందరితో తననుకలవనిచ్చే వారు కాదు. ఏకాకి అయ్యాడు. స్టూడెంట్స్ అంతా కాలేజీ గర్ల్స్ వెంటబడి కామెంట్స్ చేస్తూ సరదాగ

వుంటుంటే..... తనకు ఏ గర్ల్‌ఫ్రెండ్ లేదు. పైగా వాళ్లతనకునిక్ నేమ్స్ పెట్టి బాయ్స్‌లో సమానంగా గేలి చేయటం దుర్భరంగ తో చేది.

మనసురాయి చేసుకుని ఎవరేమన్నా బాధపడటం మానేశాడు వామనరావు.చదువేధ్రేయంగా కాలేజికివెళ్లి రావటం అలవాటు చేసుకున్నాడు.

తనపర్సనాలిటీ బట్టనెత్తి కారణంవల్ల చదువు ఎక్కడ అగిపోతుందోని వామనరావు కష్టపడి చదివి డిగ్రీలో కాలేజి ఫస్టొచ్చాడు.

ఒరే బాల్డ్‌హెడ్ బాబాయ్...... నువ్వుమొత్తానికి అసాధ్యుడివిరా......కాలేజిఫస్టొచ్చావ్ మరి......పార్టీ ఎప్పుడిస్తున్నావు? చుట్టూ మూగిన గార్ల్స్ బాయ్స్ ప్రశ్నల వర్షంతో వుక్కిరిబిక్కిరి చేశారు.

నాకు జాబ్‌వచ్చాక స్టార్‌హెూటోటల్లో గ్రాండ్‌పార్టీ ఇస్తాను. అప్పటి దాకా వెయిట్ చేయండి.

ఒరే...మరుగుజ్జు వాళ్లకు కూడా వుద్యోగాలొస్తాయా! ఎగతాళి చేశాడొకడు.

'పి.హెచ్.సి.కోటాలో వస్తుంది లేరా' అంటూ మరొకడు గేలిచేశాడు.

వీడు పార్టీ గ్రాండ్‌గా ఏమిస్తాడ్రా? వీడిలాగే పార్టీ కూడా మరుగుజ్జు సైజులోనే.....ఓ స్వీటు హాలు ఇప్పించేస్తాడు. అయినా వుద్యోగం వీడికొచ్చేవరకు....పార్టీ ఇచ్చేదాక మనం ఇక్కడేవుంటామా ఏంటి? ఎవరిదారి వారిదైపోదు?

వెక్కిరింతలు....ఎత్తి పోడుపులతో కాస్సేపు సంభాషణసాగి......తర్వాత విడిపోయి వెళ్లిపోయారు.

ఉద్యోగాన్వేషణలో పడ్డాడు వామనరావు ఒక్కో ఇంటర్వ్యూలో ఒక్కో సమస్య ఎదురైంది. నీ డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్ ఒరిజనలా ఫేకో నీవయస్సుకు.....డి.ఓ.బి.కి. ఎక్కడా పొందనేదేని ఒక చోట అర్థరహితంగ ప్రశ్నిస్తే.

రిటైర్మెంట్ వయసుమీదపడుతున్న వయసులో నీకు వుద్యోగమేంటి....అని మమరొక ఇంటర్వ్యూలో తిక్క ప్రశ్నలు వేస్తుంటే.....

ఇదంతా....నాబాల్డ్ హెడ్ మూలానవచ్చిన ప్రాబ్లమ్‌సార్. బిలీవ్‌మీ! ఐయామ్ జస్ట్ ట్వంటి ఎయిట్‌ఒన్లీ నా సర్టిపికెట్స్‌మీద ఒట్టు!.... మీమీద ఒట్టు....ఆదేవుడిమీద ఒట్టు.... నా బాల్డ్‌హెడ్ మీద ఒట్టు!!

ఖర్మేంటంటే.... హైటు.....నెత్తిన జుట్టూలేకపోయినందువల్లే ఈ ప్రాబ్లమ్...అంటూవామనరావు కమిటీ సభ్యుల కాళ్లావేళ్లా పడ్డాడు. ఉద్యోగం వస్తుందో రాదోగాని...అలనాడు మయసభలో దుర్యోధనుడికంటే ఎక్కువ పరాభవానికి గురికాక తప్ప లేదు బాల్డ్‌హెడ్ బాబాయి!

పొట్టివాడు గట్టివాడనే సామెత వామనరావుపట్ల నిజమైంది.

కష్టపడి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎగ్జామ్ రాసాడు. ఎగ్జామ్ పాసై జాబ్‌గ్యారెంటీ అనే ధీమలోవున్నాడు.

ఆర్నెల్లు తిరక్కుండానే ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్లో జాబ్ వచ్చి వామనరావు ఒడిలో వాలింది.

మనవాడికి బట్టనెత్తిఅన్నమాటేగానీ.....బుర్రనిండా తెలివితేటలే అనుకున్నది సాధించాడు......నాకొడుకు కథా...... భుజాలెగరేశాడు పతంజలి. కొడుకును ఆశ్వారదించే ప్రయత్నంలో నెత్తిన వేసిన అక్షింతల్లో ఒక్కటైనా కొడుకు బుర్రమీద నిలవకుండా అన్నా జారినేల మీద పడటంతో ఇంట్లో వారంతా పకపకానవ్వారు.

రేపు పెళ్లినాడు పిల్ల పెట్టేజిలకర్ర బెల్లం వీడి నెత్తి మీద నిలుస్తుందో లేదో......తలంబ్రాలు పోసుకున్నా ఒక్క గింజయి వీడినైతి ననుబడదుసుమా.... బామ్మ జోక్ చేసింది.

కొడుక్కువుద్యోగం కూడా వచ్చింది ఇకపెళ్లి సంబంధాలు చూడటమే తరువాయి...దమయంతి వామనరావును చూస్తు అంది.

ఆరునెలలకాలంలో ఘుమారు అరవై సంబంధాలొచ్చినా ఏ ఒక్కటి కుదర్లేదు. కేంద్రప్రభుత్వద్యోగి కదాని బోలెడు కట్నమిస్తామని సంబంధాలు అనేకం ముందు కొచ్చిన వామనరావు హైట్ లేకపోవటం......బాల్డ్ హెడ్ కావటం మూలాన ఏ ఆడపిల్లా అతడిని ఓ.కే. చెయ్యలేదు.

ఈ సమస్యకు పరిష్కారం ఏమిటని వామనరావు దీర్ఘంగా ఆలోచించి ఒకనిర్ణయానికొచ్చిన వాడై ఒక రోజు సెలవు పెట్టి సినీమా స్టూడియో కెళ్లి అక్కడ ఛీఫ్ మేకప్ మాన్‌ను కలిసి తనకు విగ్గు కావాలిని అడిగేడు.

విగ్గుల్లో అనేక సైజులు రకాలూవుంటాయ్ సార్.... మంచి హెయిర్‌లో చేసిన

లిగ్గయితే పదివేల పైమాటే.....దాన్నెలా పెట్టుకుని వాడు కోవాలో అనే విషయం మీకు తెగ చెప్పాలంటే నాదగ్గర ఓవారం రోజులు టై సాగ్ తీసుకోవాలి ట్రైనింగ్ ఫీజు సపెరేట్ అది నాలుగు వేలదాకా వుంటుంది. ఆలోచించుకుని అడ్వాన్స్ ఇచ్చి పదిరోజుల తర్వాత వస్తే మీకు 'విగ్గు' రెడి అయివుంటుంది.......అచ్చెప్పాడు మేకప్ ఛీఫ్

బాగా తల అంటేదేని మనసులో అనుకున్నా బాల్డ్ హెడ్ తో వున్నన్నాళ్లూ పెళ్లి జరగటం అసంభవం అన్పించి మనసురాయి చేసుకుని పాంట్ జేబులోంచి పర్స్ బైటికి తీసి అయిదివేల ఎడ్వాన్సిచ్చి స్టూడియో లోంచి బైటపడ్డాడు వామనరావు పురఫ్ బాల్డ్ హెడ్డ్ బాబాయ్.

విగ్గు పెట్టుకుని నిలువుటద్దంలో చూచుకుంటే సినీమా హీరో తలతానేట్టున్నాడన్పించింది.తనముఖంతనకే ముద్దొచ్చేటంత అద్భుతంగవుంది.పదే పదే విగ్గు పెట్టు కున్న తన రూపాన్ని అద్దంలో చూచుకుని తెగమురిసాడు.

మిగతాబేలన్స్ ఇచ్చి....ట్రైనింగ్‌లో ఎలా విగ్గువాడాలో క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నాడు.

'సార్.... చంద్రమోహన్ గారి లాగ మీరు కొంచెం షార్టన్నమాటేగానీ....ఇంకొక్క అంగుళన్నర వుంటేనా సినీమా హీరో అయిపోదురు.....ఛీఫ్‌మేకప్‌మాన్ అభినందనల వర్షం కురిపించాడు.

విగ్గు పెట్టుకునే ఇంటికొచ్చాడు వామనరావు ఇంట్లో కుటుంబ సభ్యులంతా అతి కష్టమీద గుర్తించారు.

నెత్తిన ఆబొచ్చు టోపి లాంటిది పెట్టుకుంటే ఇహ మన వానునుడ్ని బాల్డ్ హెడ్ బాబాయ్ అనేసి ఇక ముందు ఎవ్వరూ పిలిచే అవకాశమేలేదు.... అంటూ బోసినోటలో నవ్వింది బామ్మ.

'నా కొడుకుని ఇప్పుడు సంబంధంచూడటానికి తీసుకెడితే ఏపిల్ల కాదంటుందో చూస్తాను....కొడుకు రూపాన్ని ళనివిలీరా చూస్తూ అంది దమయంతి.

చెల్లెవైతే ఓ సినీమా హీరోని చూచినంతగా తెగ సంబరపడి పోతూ కళ్లార్ప కుండా అన్నయ్య కేసి చూస్తు వుండిపోయింది.

మొత్తానికి విగ్గు ధర్మమాని ఓ అందమైన ఆడపిల్లకి భలేగా నచ్చటంలో వామనరావు పెళ్లి ఘనంగా జరిగింది.

మాధురిలాంటి భువనైక సుందరికి తాను నచ్చటంనిజంగ పూర్వ జన్మ సుకృతాంగ భావించుడు వామనరావ్.

శోభనం రాత్రి గదిలో కూర్చుని సెంటు పూలపరిమళాలను ఆఘ్రాణిస్తూ మాధురికోసం నిరీక్షిస్తున్నాడు వామనరావు.

చేతిలో పాలగ్లాసుతో ఎంట్రీ ఇచ్చింది మాధురి. పందిరి మంచాన్ని సమీపించాక ఇద్దరూ పాలు పంచుకున్నారు. కబుర్లాడుకున్నారు. ముద్దులాడుకున్నారు.ఇద్దరూ పడక ఏకమై దొర్లారు.

వామనరావు నెత్తినున్న విగ్గు మాడి బెడ్‌మీదపడిన దృశ్యం మాధురి కంటబడింది.

వాటీజ్ దిస్ లందుకే ఛీప్ ట్రిక్స్ ప్లే చేసి నన్ను మోసం చేశారు. నీవంటి ముసలాడికి నావంటి అందమైన పిల్లకావలసి వచ్చిందా...అందుకని ఈవిగ్గు నాటకం ఆడారా? యూఛీట్....... అనేసి కావిలో బలంగా ఓ తాపు తన్నింది వామనరావుని.

ఆ తన్నుకు గదిలోంచి వామనరావు వచ్చి హాల్లో పడ్డాడు......పెనంమీద నుండి పొయ్యిలో పడ్డట్టనిపించిందా క్షణంలో. విగ్గు వూడిపడి తన బండారం బహిర్గతమైనందుకు సిగ్గుపడ్డాడు.

--- సమాప్తం ---